క్లుప్తంగా

బీజేపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ నాయకులు

గోదావరిఖని: నగరంలోని పలువురు నాయకులు శనివారం బీజేపీలో చేరారు. స్థానిక గంగానగర్‌లోని అమరేందర్‌రావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు చేరగా బీజేపీ నాయకులు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంబీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాదె రాయమల్లుతో పాటు పలువురు పార్టీలో చేరారు. నాయకులు బూడిద రమేశ్, మల్లారెడ్డి, ఇరుగురాల శివకుమార్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

వడ్డె ఓబన్నకు నివాళి



నివాళి అర్పిస్తున్న వడ్డెరలు

రామగుండం: స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర కులబాంధవుడు వడ్డె ఓబన్న జయంతి శనివారం వడ్డెర కులస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా యూత్ అధ్యక్షుడు చెట్టి రాజశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటూ యావత్ వడ్డెర జాతిని ఏకం చేసిన మహానుభావుడు ఓబన్న అంటూ ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వల్లెపు సాయికుమార్, శివరాత్రి గంగాధర్, గంగాప్రసాద్, బోదాసు రజిత, కనకలక్ష్మి, కొమ్మురాజుల శ్రీనివాస్, చెట్టి మల్లేశ్, సంపంగి మహేశ్ పాల్గొన్నారు.

పగిలిన పైపులైన్ నిలిచిన తాగునీటి సరఫరా



మరమ్మతు చేస్తున్న సిబ్బంది

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్, శ్రీపాదరావు విగ్రహం మూలమలుపు వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగిలింది. దీంతో పలు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ఓ పార్టీకి చెందిన నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి డ్రిల్స్ వేస్తుండగా పైపులైన్ కింద ఉండడంతో పైపులైన్ పగిలిపోయింది. దీంతో విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ అధికారులు వచ్చి పైపులైన్‌కు మరమ్మతు చేయించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న చేనేత నాయకులు

సుల్తానాబాద్‌రూరల్: చేనేత, మరమగ్గం కార్మికుల సంక్షేమానికి పథకాలు ప్రకటించినందుకు శనివారం మండలంలోని కనుకుల శ్రీవేంకటేశ్వర చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సంఘం అధ్యక్షుడు బోగ రమేశ్ మాట్లాడారు. చేనేత కార్మికుల కోసం అభయ హస్తంలో భాగంగా చేనేత పొదుపు (త్రిఫ్ట్), చేనేతన్నకు భద్రత, చేనేత భరోసా పథకాలు ప్రకటించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కోశాధికారి అంజయ్య, మేనేజర్ రాములు, డైరెక్టర్లు రాజేశం, లక్ష్మి, వెంకటయ్య, యాదగిరి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువల్లో పూడికతీత పనులు

కాల్వశ్రీరాంపూర్: ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి భూములకు సాగునీరందించడమే లక్ష్యంగా శనివారం మండలంలోని మంగపేటలో పొక్లయిన్ ద్వారా ముళ్లపొదలు, పూడిక తొలగిస్తున్నామని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ తెలిపారు. శనివారం పూడిక తీత పనులను ఆయన పరిశీలించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదయ్య, రైతులు ఉన్నారు.

రోడ్డుపై గుంత పూడ్చివేత



రామగుండం: గోదావరిఖని నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం కూడలిలో రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. దీంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త దారంగుల కుమార్ సొంతంగా సిమెంట్ కాంక్రీట్ మిశ్రమంతో శనివారం గుంత పూడ్చివేశారు. కుమార్‌ను పట్టణ ప్రజలు అభినందించారు.

పాఠశాలల్లో ముందస్తు సంబరాలు



కాల్వశ్రీరాంపూర్: వేడుకల్లో మాజీ వైస్ ఎంపీపీ శిరీష



కమాన్‌పూర్: ఆపిల్ కిడ్స్ పాఠశాలలో..



పాలకుర్తి: జీడీనగర్ యూనివర్సల్ స్కూల్‌లో



పాలకుర్తి: ముందస్తు సంక్రాంతి వేడుకల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు



ముత్తారం: కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ముగ్గులు వేస్తూ..



ఎలిగేడు: మండల కేంద్రంలోని అరవి స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లోని ఆలీవర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. చిన్నారులు హరిదాసుల వేషధారణలతో అలరించారు. మండల పరిధిలోని పుట్నూర్ గ్రామంలో ఉన్న గ్లోబల్ ఇంగ్లిష్ మీడియం, జీడీనగర్‌లోని యూనివర్సల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో ముందస్తు సంబరాలు నిర్వహించారు.

ఎలిగేడు: మండల కేంద్రంలోని అరవి లిటిల్‌కిడ్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ మూర్తి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడులు ఘనంగా నిర్వహించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని కంఫర్ట్, ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్, పెగడపల్లి క్రిసెంట్ విద్యాసంస్థల్లో, వేదవ్యాస హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, సర్పంచులు ఆరెల్లి సుజాత, సంగీత, పాఠశాల కరస్పాండెంట్లు ఉమామహేశ్వర్, దివాకర్‌రెడ్డి, ఆయాజ్, ప్రిన్సిపాల్ సదయ్య, నజీర్ పాల్గొన్నారు.

ముత్తారం: ముత్తారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం



మంథని: విజేతలకు బహుమతి ప్రదానం



రామగిరి: కృష్ణవేణి పాఠశాలలో..



పెద్దపల్లిరూరల్: వ్యవసాయ మార్కెట్ యార్డులో ముగ్గులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ స్వరూప

పెద్దపల్లిరూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. వెలమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, బుచ్చారావు, సంపత్‌రావు, సుష్మ, లావణ్య బహుమతులు అందజేశారు. అలాగే వ్యవసాయ మార్కెట్‌యార్డులో గాండ్లతిలకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప పరిశీలించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

మంథనిలో..

మంథని: మంథనిలోని కాకతీయ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాలలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ప్రథమ బహుమతి కోమలత, శ్రావణికి రూ.3016, ద్వితీయ బహుమతి రమాదేవి, శ్వేతకు రూ.2016, తృతీయ బహుమతి భాగ్యలక్ష్మి, మౌనికకు రూ.1016 నగదు బహుమతులను మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ అందించారు. వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్ రవి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి, డైరెక్టర్లు రవికిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, స్రవంతి, పావనిరెడ్డి పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో..

రామగిరి: మండలంలోని కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఆర్జీ–3 సేవా సమితి అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి విద్యార్థులు, వారి తల్లులు, టీచర్లతో వేడుకలు జరుపుకున్నారు. అలాగే గత సంవత్సరం పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో 10 గ్రేడ్ సాధించిన కొలిపాక కృష్ణమనోహర్‌కు రూ.10,116 అందజేశారు. మాజీ సర్పంచ్ గంట పద్మ, ఎస్‌వోటూ జీఎం సతీమణి గీతారాణి, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డైరెక్టర్లు అనిల్, రంజిత్, సేవా సభ్యురాలు అశ్విని పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• సింగరేణి సెక్యూరిటీ గార్డు ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి జనగామ సమీపంలోని మిలీనియం క్వార్టర్స్ వెనుక అవుల శివప్రతాప్(49) అనే సింగరేణి కార్మికుడు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం శివప్రతాప్ ఆర్జీ–3 ఏరియా ఎస్అండ్‌పీసీలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతాప్ గతంలో తన అవసరం నిమితం కొంత మంది నుంచి అప్పు తీసుకున్నాడు. వారు డబ్బులు ఇవ్వాలని అడగడంతో శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు సుభాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు తెలిపారు.

• ఓసీపీ–3లో ప్రయివేట్ వోల్వా బోల్తా

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3 ప్రయివేట్ ఓబీలో కంపెనీకి చెందిన వోల్వా వాహనం బోల్తాపడింది. శనివారం తెల్లవారుజామున ఓబీ డంపింగ్ చేసి తిరిగి లోడ్‌కు వెళ్తున్న క్రమంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో వాహనం ధ్వంసం కాగా ఆపరేటర్ సురక్షితంగా బయటపడ్డాడు.

• అద్దె ప్రాతిపదికన వాహనాలు నడిపేందుకు అవకాశం

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియాలో అద్దె ప్రాతిపదికన వాహనాలు నడిపేందుకు అవకాశం కల్పించినట్లు ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ తెలిపారు. ఆసక్తి గల ప్రభావిత గ్రామాల వ్యక్తులు, భూనిర్వాసితులు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు దరఖాస్తుకు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 15లోగా ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

• నియామకం

మంథని: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంథనికి చెందిన నలుమాసు ప్రభాకర్ ఎంపికయ్యారు. హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు రామ్మోహన్‌రావు నియామక పత్రం అందించారు.

• కొత్తపల్లిలో గోదా కల్యాణం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో శనివారం శ్రీగోదాదేవి రంగనాయకస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఏటా ధనుర్మాసంలో కల్యాణం నిర్వహిస్తుంటారు. అర్చకులు కృష్ణమాచారి, ఉపేందర్ కల్యాణ వేడుక నిర్వహించారు.

• పెరిగిన వేతనాలు అమలు చేయాలి

గోదావరిఖని: సంస్థలో పనిచేస్తున్న సఫాయి కర్మచారి కార్మికులకు పెరిగిన వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు ఎంఏగౌస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. సింగరేణి సంస్థలో సులభ్ కాంప్లెక్స్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు యాజమాన్యం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సవరించిన వేతనాలు చెల్లించాలన్నారు.

• నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

ఓదెల: మండలంలో నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పొత్కపల్లి ఎస్సై డి.రమేశ్ తెలిపారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనివారం ఎస్సై మాట్లాడారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రవచ్చని పేర్కొన్నారు.

• సెలవుల్లో పాఠశాలలు నిర్వహించొద్దు

గోదావరిఖనిటౌన్: సంక్రాంతి సెలవుల్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక తరగతుల పేరుతో తరగతులు నిర్వహించొద్దని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రీతం అన్నారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

• కార్మికులకు దుప్పట్లు పంపిణీ

రామగిరి: మండల కేంద్రంలోని సెంటినరికాలనీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వలస కార్మికులకు శనివారం కార్మిక నాయకుడు దుప్పట్లు అందజేశారు. మామిడి కుమార్ ఉన్నారు.

• బిల్డింగ్‌పై నుంచి పడి బాలుడికి తీవ్రగాయాలు

ధర్మారం: మండల కేంద్రం గౌడకాలనీకి చెందిన కోనేటి విష్ణు (10) శనివారం బిల్డింగ్‌పై ఎక్కి పతంగి ఎగురవేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో కుటుంబసభ్యులు 108 వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. విష్ణు తలకి, కుడిచేతికి తీవ్రంగా గాయపడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

• నేటి నుంచి మంథనిలో క్రికెట్ టోర్నమెంట్

మంథని: మంథనిలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు మారుపాక నటరాజ్, తేజ పటేల్, మారుపాక పవన్, ఇష్తాకర్, లకాన్, రితేశ్, బానేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 94416 03990, 73375 63437 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

• ఆలయంలో కూడారై ఉత్సవం

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవం ఆలయ అర్చకులు బండవరం రంగనాథచార్యులు నిర్వహించారు. ఈ నెల 13న ఆలయంలో శ్రీగోదా రంగనాథుల కల్యాణం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా కూడారై ఉత్సవంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. 108 గంగాలాలలో పాయసం స్వామివారికి నివేదన చేశారు.

సీఎంకు కృతజ్ఞతలు



సీఎంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న చైర్మన్ కిషోర్‌రెడ్డి

ధర్మారం: మండల కేంద్రానికి చెందిన నార కిషోర్‌రెడ్డిని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్‌గా నియమించినందుకు శనివారం కిషోర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

గోదావరిఖని: ఐఎన్‌టీయూసీ క్యాలెండర్‌ను సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. జనక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. వైస్ ప్రెసిడెంట్ సదానందం, నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, లక్ష్మీపతిగౌడ్, అక్రం, వికాస్‌కుమార్, శంకర్‌నాయక్, దార సుశీల, కొత్త సత్యనారాయణరెడ్డి, పుట్ట రమేశ్ పాల్గొన్నారు.

ట్రినిటిలో ఫ్రెషర్స్ డే



పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ట్రినిటి ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం ఎంబీఏ విద్యార్థులు ఫ్రెషర్స్‌డే వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశన్, ఏవో సురేశ్, రాజిరెడ్డి, హెచ్‌వోడీ ఆరిఫ్, అంబిక, రామ్మోహన్, రమేశ్, శ్రావణి, శ్రీలత, సన ఉన్నారు.

గోదారంగనాయకస్వామి కల్యాణం

సుల్తానాబాద్: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం గోదారంగనాయక స్వామి కల్యాణోత్సం వైభవంగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ పల్ల మురళి, సుగుణాకర్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు భాస్కర్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన కందుల ఓదెలు వైద్యఖర్చుల కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రభుత్వం నుంచి రూ.3లక్షల ఎల్‌వోసీ మంజూరు చేశారు. ఓదెలు గుండె చికిత్స చేయించుకోగా ఇటీవల రూ.3.75 లక్షల ఎల్‌వోసీ అందించారు. మరోసారి చికిత్స కోసం మంత్రిని విన్నవించగా ప్రభుత్వం నుంచి ఎల్‌వోసీ మంజూరు చేయగా శనివారం అందజేశారు.

భగవద్గీత ప్రచారం

పెద్దపల్లిరూరల్: మండలంలోని అప్పన్నపేట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో శనివారం హిందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. సభ్యులు నిరంజన్, రాజు, రవీందర్‌రెడ్డి, దేవేంద్ర, నాగిరెడ్డి, సతీశ్‌చారి, శంకర్, సాయివెంకట్ రాహుల్, లత, ధనలక్ష్మి, శ్రీదేవి, జ్యోతి, చంద్రవ్వ, చంద్రకళ ఉన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలి



బహుమతి అందిస్తున్న అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్: సంస్కృతి, సంప్రదాయాలను ప్రతీఒక్కరు పాటించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ అన్నారు. పట్టణంలోని సుభాష్‌నగర్‌లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, అంబేడ్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆరెపల్లి రాహుల్, కౌన్సిలర్ పారుపెల్లి జ్ఞానేశ్వరి గణపతి పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

సింగరేణిని అభివృద్ధి పథంలో నడిపించాలి



యువ ఉద్యోగులతో జీఎం వెంకటయ్య

గోదావరిఖని: యువ ఉద్యోగులతో సింగరేణి సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య పేర్కొన్నారు. స్థానిక నిమ్‌లో శనివారం జరిగిన ముగింపు శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శిక్షణ ద్వారా సంస్థ స్థితిగతులు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని సూచించారు. సరికొత్త ఆలోచనలతో సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సంస్థలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు. శిక్షణలో ఉన్న 29 మంది ట్రైనీ మైనింగ్, ఇద్దరు హైడ్రోజియాలజీ ట్రైనీలకు రెండు వారాల పాటు సింగరేణి సంస్థలోని అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పలు విభాగాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాముడు, డీజీఎం నిమ్ హుస్సేనీ, సిమ్‌టార్స్ డీజీఎం విజయ్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, పర్సనల్ డీజీఎం అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గనిపై అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని: గనిపై 24గంటల పాటు అంబులెన్స్ అందుబాటులో ఉండాలని ఐఎన్‌టీయూసీ నాయకులు కోరారు. ఆర్జీ–2 ఏరియా వకీల్‌పల్లిగనిలో శనివారం సమస్యలు పరిష్కరించాలని మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో కార్మికులను తరలించేందుకు అంబులెన్స్ ఉంటే ప్రాణాపాయం తప్పుతుందన్నారు. పిట్ సెక్రటరీ జగదీశ్, ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణరెడ్డి, విజయ్, అంజయ్య, భూమయ్య, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

కోలిండియా స్థాయి పోటీల్లో సత్తా చాటాలి



బహుమతి అందజేస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: సింగరేణి పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు కోలిండియా స్థాయి పోటీల్లో సత్తా చాటాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య ఆకాంక్షించారు. యైటింక్లయిన్‌కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో శనివారం రాత్రి 32వ క్రీడల వార్షిక వేడులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన బి.శ్రీకర్, పవన్‌కుమార్‌ను సన్మానించారు. యూనియన్ నాయకులు జీగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, డీజీఎం పర్సనల్ ఎస్.అనిల్‌కుమార్, వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంతి భవనం ఏర్పాటు చేయండి



వినతిపత్రం అందజేస్తున్న ఈపీ ఆపరేటర్లు

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2లో ఈపీ ఆపరేటర్లకు విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని శనివారం ప్రాజెక్టు అధికారి వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. తమకు బ్రేక్ ఉన్న సమయంలో, ఖాళీ సమయంలో విశ్రాంతి కోసం సరైన సదుపాయాలు లేవన్నారు. ప్రస్తుతం ఉన్న విశ్రాంతి భవనం వీలుగా లేదని, కాంట్రాక్టు కార్మికులు, ఆయా హోదాల్లో ఉన్న సింగరేణి కార్మికులు వచ్చి ఉండడంతో తమకు విశ్రాంతి తీసుకోవడానికి వీలు కావట్లేదని పేర్కొన్నారు. ఈపీ ఆపరేటర్లందరికీ ప్రత్యేక విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో విన్నవించారు. ఓసీపీ–2 ఈపీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.రెండు లక్షల విరాళం



శ్రీనివాస్‌రావును సన్మానిస్తున్న చైర్మన్, సభ్యులు

ధర్మారం: మండల కేంద్రంలోని పర్వతాల శ్రీమల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి వెల్గటూర్ మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొనుగోటి శ్రీనివాస్‌రావు (పీఎస్ఆర్) రూ.2లక్షల విరాళం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయనను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఆలయం ఎదుట ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ దాగేటి శంకరయ్య, కోశాధికారి అరుకుడి లచ్చయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం, మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశంగౌడ్, నాయకులు దేవి జనార్దన్, కాడే సూర్యనారాయణ, ఓరం చిరంజీవి, యాదవ సంఘం అధ్యక్షుడు తుమ్మల కొమురయ్య, నాయకులు జంగ మహేందర్‌యాదవ్, నలిగేటి గట్టయ్య, తుమ్మల రాంబాబు, ఉదయ్‌యాదవ్ పాల్గొన్నారు.

శ్రీరామచంద్రస్వామి ఆలయంలో విశేష పూజలు



రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ సముదాయంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం ఎదుట శనివారం మహిళా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారికి కూడారై పూజలు చేశారు. పాయసం తయారుచేసి నైవేద్యం సమర్పించారు. 3గంటల పాటు మహిళలు 108 స్టీలు పాత్రలకు విశేష పూజలు చేయించిన ఆలయ పూజారి కమ్మల చంద్రశేఖరశర్మ అనంతరం స్వామివారికి పాత్రల్లో పాయసం నైవేద్యం సమర్పించారు.

షోటోకాన్ కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్ట్



గ్రేడింగ్ టెస్టులో పాల్గొన్న విద్యార్థులు

మంథని: మంథనిలోని లక్ష్మీభారతి ఫంక్షన్ హాల్‌లో శనివారం షోటోకాన్ కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ టెస్టు నిర్వహించినట్లు ఇన్‌స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి బెల్టులు, ప్రశంస పత్రాలు అందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ, వైస్ చెర్మన్ శ్రీపతి బానయ్య, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్, కౌన్సిలర్ వీకె.రవి, మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ అజీమ్ ఖాన్, షోటోకాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, సీనియర్ మాస్టర్ పర్శ బక్కయ్య ఉన్నారు.